జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 17 | మార్చి | 2025 | పేజీలు:6

# శీనన్న షి'కారు'



మంత్రి పొంగులేటి శీనన్న ఖమ్మంలో షి"కారు" చేశారు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతనంగా కొనుగోలు చేసిన ఫార్చ్యూనర్ కారును ఆదివారం ఉదయం పొంగులేటి ఆవిష్కరించారు. అనంతరం ఆ కారును స్టార్ట్ చేసిన మంత్రి సరదాగా నడుపుతూ ఎన్టీఆర్ సర్కిల్ వరకు వచ్చారు. పొంగులేటిని అనుసరిస్తూ ఆయన కాన్వాయ్ వెనకనే వచ్చింది. కారు దిగాక పాయంకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుంచి తన కాన్వాయ్ లో ఇల్లందు పర్యటనకు బయలుదేరి వెళ్ళారు.

- ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి)

# దళితులంటే బీఆర్ఎస్‌కు ఎప్పుడూ చులకనే..!

స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమంచడమే అందుకు నిదర్శనం

నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మహమ్మద్ జావేద్, రాష్ట్ర హస్తకళా చైర్మన్ నాయుడు సత్యం

కేటీఆర్, జగదీష్‌రెడ్డి దిష్టి బొమ్మలు దహనం

ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : దళితులంటే బీఆర్ఎస్ నాయకులకు ఎప్పుడూ చులకన భావమేనని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆరోపించారు. అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్‌ను అవమానించినందుకు నిరసనగా టిపిసిసి ఆదేశానుసారం ఆదివారం జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం ఎదుట జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ ల దిష్టిబొమ్మలను దహనం చేశారు.

2 లో





5 లో

# లోక్యతండాలో సంబురంగా 'రంగోలి'

## ముగిసిన మూడురోజుల హోలీ వేడుకలు

**కూసుమంచి, మార్చి 16, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోక్యతండా పంచాయతీలో రంగోలి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పంచాయతీ పరిధిలోని లోక్యతండా, జగ్మల్ తండా, కొత్త తండాలో రెండు రోజుల పాటు హోలి వేడుకలను జరుపుకున్న తండా వాసులు మూడవ రోజు ఆదివారం రంగోలి జరుపుకున్నారు.

# అధికలోడుతో యధేచ్ఛగా కంకర తోలకాలు



4 లో

రోడ్డుపై జారిపడుతున్న కంకర

పాదచారులకు, ద్విచక్రవాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

టిప్పర్లను రోడ్డుపై నిలుపుదల చేసిన స్థానిక ప్రజలు

పట్టించుకొని అధికారులు

# కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం



**సత్తుపల్లి ,మార్చి16 (ప్రజా జ్యోతి) :** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను పట్టణంలోని రింగ్ సెంటర్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత స్పీకర్, దళితులు మరియు బీసీలను చిన్న చూపులు చూడటం,వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బిఆర్ఎస్ పార్టీకి అలవాటై న పనేనని,తెలంగాణ వస్తే దళితులను ముఖ్యమంత్రి చేస్తాను అన్న కెసిఆర్ మాట తప్పడని,అదే అలవాటు ఈ నాయకులు కూడా అలవర్చుకున్నారని ఎద్దేవా చేశారు.దళితులు బీసీలపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ పట్టణంలోని నినాదాలు చేసి వారి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పార్టీ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,గాదె చెన్నారావు,కమల్ పాషా, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సందీప్ గౌడ్, రఫీ,మానుకోట ప్రసాద్, కొప్పుల నరేందర్ రెడ్డి, యూనిస్,ఆంగోతు రామారావు,గంధ్ర విజయసారధి రెడ్డి,సూర్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**సత్తుపల్లి, మార్చి16 (ప్రజా జ్యోతి) :** మండలం పరిధిలోని గంగారం తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నిమ్మటూరు రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ,భారత దేశంలో నిర్మాణరంగం చాలా కీలకమైందని, ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని, నిర్మాణ రంగంలో పనిచేయు కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటియుసి నాయకత్వం నిర్వహించిన పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యుడిఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సత్యాన్ని తీసుకొచ్చింది అని అన్నారు. ఈ చట్టానికి అనుకూలంగా నిర్మాణ కార్మికులు సంక్షేమం కొరకు బోర్డులు ఏర్పాటు చేయటం, నిర్మాణ పనుల నుండి ఒక్క శాతం సెస్సు వసూలు చేసి కార్మిక సంక్షేమానికి ఉపయోగించాలని, సెస్సుచట్టం నిర్దేశించబడినది 1996 చట్టము వచ్చినప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో 2009 సంక్షేమ బోర్డు అమలలోకి వచ్చింది అని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో 2015లో ప్రత్యేక బోర్డు ఏర్పాటు జరిగిందిని, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సెస్సుడబ్బులు తెలంగాణకు నేటికీ బదిలా యించబడలేదని, ప్రస్తుతం బోర్డులో 18 లక్షల మంది నమాజ్ ఉన్నారని అదేవి ధంగా సెస్సుద్వారా 2500 కోట్లు కు పైగా సమకూర్చబడినవి అని అన్నారు. ప్రస్తుతం ఉన్న సంక్షేమ చట్టంలో నిబంధనలు ఆయా రాష్ట్రాలకు అనుకూలంగా మార్పు లు చేసుకునే విధానాలను ఉన్నవి.కాబట్టి దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో ఉండాలని సభ్యుల నమోదు సభ్యులకు గుర్తింపు కార్డులు సభ్యత్వ రెన్యువల్ చేసి,ప్రమాద నష్టపరిహారంతో పాటు 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్,వలస కార్మికులకు ఒక రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాల్లో పని చేయు వారికి దేశంలో ఎక్కడైనా వర్తించే విధంగా గుర్తింపు కార్డులు ఉండాలని సంక్షేమ బోర్డును రద్దు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, ఆలిండియా కాన్ ఫెడరేషన్ ఆప్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఎ ఐ సి బి సి డబ్ల్యు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఈనెల 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తరలిరావాలని రామకృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కంచి శ్రీనివారావు, భవానివెంకట్రావు,నాగేశ్వరావు,మాల్యాద్రి,పుల్లయ్య,ప్రసాద్‌సత్యం పాల్గొన్నారు.

# దళితులంటే బీఆర్ఎస్‌కు ఎప్పుడూ చులకనే..!

**స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమంచడమే అందుకు నిదర్శనం**

**నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మహమ్మద్ జావేద్, రాష్ట్ర హస్తకళా చైర్మన్ నాయుడు సత్యం**

**కేటీఆర్, జగదీష్‌రెడ్డి దిష్టి బొమ్మలు దహనం**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** దళితులంటే బిఆర్ఎస్ నాయకులకు ఎప్పుడూ చులకన భావమేనని కింది స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇదే తంతు అని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆరోపించారు. అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ ను అవమానించినందుకు నిరసనగా టి పి సి సి ఆదేశానుసారం ఆదివారం జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం ఎదుట జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జావేద్,రాష్ట్ర హస్తకళా ఛైర్మెన్ నాయుడు సత్యం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యాలు మాట్లాడుతూ... టిఆర్ఎస్ నాయకత్వం దళిత నాయకుల పట్ల దళిత ప్రజాప్రతినిధుల పట్ల అనుచితంగా అమర్యాదగా అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ను గుంటకట్ల జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదను మంటగలిపారని అసహనం వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేసి దళిత వివక్ష చూపించారని గుర్తు చేశారు. అంతేకాకుండా లోక్ సభ స్పీకర్గా తెలంగాణ బిల్లులో పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణ వచ్చి ప్రాథమిక మంత్రి కేసీఆర్ అపార్ట్మెంట్కు అడిగిన ఇవ్వకుండా అవమానపరిచారని, నేరెళ్లకు వెళితే అరెస్ట్ చేసి దళిత లో పట్ల వారి వైఖరి నిరూపించుకున్నారని తెలిపారు. రాజ్యాంగబద్ధ పదవులపై గౌరవం లేదని, రాజ్యాంగ బద్ద పదవుల్లో ఈ వర్గం వారు ఉన్నా గౌరవించాలని కనీస అవగాహన లేకుండా టిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ స్పీకర్ గా దళిత వ్యక్తి ఉండడం వల్లే స్పీకర్ ను బిఆర్ఎస్ నాయకులు అవమానపరిచారని దళిత బిడ్డ ఆయన స్పీకర్ను అవమానించడంతో దేశం నివ్వెర పోయిందని అన్నారు. మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉండి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన వారు స్పీకర్ చేయను అవమానపరచడం సిగ్గుచేటు అన్నారు. దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించేందుకు నేడు టిపిసిసి ఆదేశానుసారం జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ ల దిష్టి బొమ్మలు దహనం చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా జగదీశ్ రెడ్డి చేసిన తప్పును ఒప్పుకొని శ్రీకర్కు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,నగర ఓబీసీ, మైనారిటీ ఎస్టి సెల్,అద్యక్షులు బాణాల లక్ష్మణ్,షేక్ అబ్బాస్ భేగ్ శంకర్ నాయక్,కార్పొరేటర్లు లాకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్,చామకురి వెంకటనారాయణ,మండడపు లక్ష్మీ మనోహర్, బండి నాగేశ్వరరావు,వాసీం, భూక్యా సురేష్ నాయక్, నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్,భీరెడ్డి రమేష్, కాసిన్ని శ్రీనివాస్, సాదె శంకర్, యాస బోయిన శ్రీశైలం,మహమూద్, యశ్వంత్ ,జాని, జాకీర్ హుస్సేన్, గుంటి భవాని,ఊరుకొండ్ చంద్రిక, బలుసు, లక్ష్మీ, జ్యోతి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి పొండులేటి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో శనివారం రాత్రి పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జొన్నలగడ్డ రవి కుమార్తె వివాహానికి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చౌడపు వెంకటేశ్వర్లు కల్యాణ మండపం, ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం వైరా పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి స్థానికంగా జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, బానోత్ విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ప్రముఖుల ఆశీస్సులు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రముఖ సినీ హీరో సుమన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల కమల్ రాజ్,కూరాకుల నాగభూషణం, తోట వీరభద్రం లతో కలిసి నూతన వధూవరులు దివ్య-వంశీకృష్ణ చైతన్యలను ఆశీర్వదించారు.జల్లెల శ్రీనివాసరావు-నిర్మల కూతురు దివ్య పెళ్లి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలం సాయినగర్ కాలనీ వాస్తవ్యులు నిమ్మల కాశీనాథ్ యాదవ్-సునంద రాణిల ఏకైక కుమారుడు వంశీకృష్ణ చైతన్యతో ఖమ్మంలో ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది.కిన్నెరసాని థియేటర్ ఎదురుగా కిరాణం,జాగిరి మర్చంట్ ఏసీ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హీరో సుమన్, బీఆర్ఎస్ నాయకులు లింగాల కమల్ రాజ్,నాగభూషణం, తోట వీరభద్రం తదితర ప్రముఖులతో కలిసి హాజరై పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల పరీక్ష



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ఏక లవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆరవ తరగతి సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి 12.30 గంటల వర కు ప్రశాంతంగా జరిగింది. కేసీఆర్ కాలనీకి ఎదురుగా ఉన్న గాయత్రీ బిల్డింగ్‌లో ఉన్న గిరిజన ప్రతిభా పాఠశాలలో కేటాయించిన కేంద్రంలో ఉదయం తొమ్మిది గంటల నుండి తల్లిదండ్రులు తమ పిల్లలతో చేరుకు న్నారు. తల్లిదండ్రులకు, తగిన ఏర్పాట్లు చేసి విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షకు అనుమతించారు. 505 మంది విద్యార్థులను కేటాయించగా 472 మంది హాజరు అయ్యారని మొత్తం 93% హాజరు శాతం నమోదయ్యిందని కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి తెలిపారు. పరీక్షకు పరిశీలకుడుగా వీర్యా నాయక్ హాజరయ్యారు.

## బానోత్ కిరణ్‌కుమార్‌ను పరామర్శించిన భూక్యా సురేష్‌నాయక్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం రూరల్ మండలం,తీర్థాల గ్రామానికి చెందిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్.కిరణ్ కుమార్ పై మొన్న రాత్రి బి ఆర్ ఎస్ గుండాలు వెనక నుండి చేసిన రాళ్ళ దాడిలో తీవ్రంగా గాయపడిన కిరణ్ ను పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఇలాంటి సంఘటన పిరికి పందళ చర్యగా భావిస్తున్నామన్నారు.తక్షణమే దాడి చేసిన బి ఆర్ ఎస్ గుండాలను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని ఖమ్మం రూరల్ పోలీస్ వారిని కోరతామని సురేష్ నాయక్ తెలిపారు.కిరణ్ ను మరియు వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వారితో పాటు ఖమ్మం జిల్లా నాయకులు మద్ది.వీరా రెడ్డి,శేష్ రెడ్డి,నవీన్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జవహర్ లాల్‌కు భద్రునాయక్ ఘననివాళి



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మేడ్చల్ జిల్లా పోలీస్ కేంద్రం వైస్ ప్రిన్సిపాల్ , డిఎస్పి , వైరా మాజీ ఎమ్మెల్యే సోదరుడు జవహర్ లాల్ కర్మ , సంతాప సభ లో పలువురు ఘనంగా నివాళు లు అర్పించారు. ఆదివారం చిన్న ఈ ర్లపూడి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు సమక్షంలో జరిగిన కర్మ , సంతాప సభ లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , వీరనరీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రవీంద్ర నాయక్ లు పాల్గొని , ఘనంగా నివాళులు అర్పించారు. కొద్దిసేపు జవహర్ లాల్ చిత్రపటం ఎదుట శ్రద్ధాంజలిలి ఘటించారు. ఆయన సేవలను కొనియాడారు. మృతుడు జవహర్ లాల్ సోదరులు వైరా మాజీ శాసనసభ్యులు మదన్ లాల్ , ఎఫ్ సి ఐ మేనేజర్ సుందర్ లాల్ , కుటుంబ సభ్యులకు సంతాపం , సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి స్పందన, మీడియా ఇన్చార్జి త్రివేణి ,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి ,ఉపాధ్యక్షురాలు విజయ, గౌరవ సలహాదారులు కే .లక్ష్మి ,పి .జ్యోతి లు పాల్గొని ,నివాళులు అర్పించారు.

## జవహర్ లాల్ దశదిన కర్మ పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామం ఇటీవల యాక్సిడెంట్లో మరణించిన వైరా మాజీ ఎమ్మెల్యే బాణోతు మదన్ లాల్ సోదరుడు బాణోతు జవహర్ లాల్ (%ాబూ%) దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని,వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,పోటు లెనిన్,మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు..



# జవహర్‌లాల్‌కు ప్రముఖుల నివాళులు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ),బచ్చు విజయ్ కుమార్,నాగండ్ల కోటేశ్వరరావు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీలతో కలిసి మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ సోదరుడు స్వర్గీయ జవహర్ లాల్ కు ఘనంగా నివాళులర్పించారు.అసిస్టెంట్ కమాంటెండ్ (ఏసీపీ)జవహర్ లాల్ ఈనెల 7వతేదీ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ఆయన స్వగ్రామం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం ఈర్లపుడిలో దశదిన కర్మకాండ ఆదివారం జరిగింది.ఈ కార్యానికి ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి అజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు కమల్ రాజ్, ఆర్జేసీ,విజయ్ కుమార్, కోటేశ్వరరావు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధీలతో కలిసి హాజరై స్వర్గీయ జవహర్ లాల్ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.స్వర్గీయ జవహర్ లాల్ సోదరుడు మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్, కుటుంబ సభ్యులు,బంధుమిత్రులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టీ దంపతులకు శీలం బ్రమ్మారెడ్డి శుభాకాంక్షలు



**కల్లూరు, మార్చి16 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విక్రమార్క ఉన్నప్పుడు 2023 ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామం నుంచి ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 108 రోజులు 1360 కిలోమీటర్లు పాదయాత్ర ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఆరోగ్యం సైతం లెక్కచేయకుండా ఖమ్మం జిల్లా వరకు దిగ్విజయంగా పాదయాత్ర పూర్తిచేసుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి పునాదులు వేసిన నేటికీ రెండు సంవత్సరాలు జరిగిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ కల్లూరు పట్టణంలో ఆదివారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం భట్టీ దంపతులకు ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి వేంసూరు మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె ప్రసాద్,మండల బీసీ సెల్ అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ,కిసాన్ మండల ఉపాధ్యక్షులు యలమారెడ్డి వెంకట్రామిరెడ్డి,మంచాల వెంకటేశ్వర్లు,గాలం రవీందర్, విజయదాస్,ఐలూరి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకంలి ప్రకటించిందని, ఈ పథకం కింద గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికలను ఆమోదించడం జరిగిందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లాలో ఉన్న అర్హత, ఆసక్తిగల గిరిజన నిరుద్యోగులు OBMMS ఆన్లైన్ పోర్టల్ https://tgobmmsnew .cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని, అర్హత ప్రమాణాలు పథకాలు మరియు ఇతర వివరములు https://tgobmms.cgg.gov.in వెబ్ సైట్ నందు పొందుపరచబడినవని, ఈ నమోదు ప్రక్రియ ఈనెల 17 నుండి వచ్చేనెల 5వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ప్రాజెక్టు అధికారి, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం చరవాణి నెంబర్ 94928 06325 మరియు 98485 22 841 నంబర్లకు ఫోన్ ద్వారా తెలుసుకోవాలని లేదా మీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలలో సంప్రదించగలరని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని ఎంపీడీవోలు రాజీవ్ యువ వికాసం పథకం గురించి గిరిజన నిరుద్యోగ యువకులకు తెలిసేలా మీ మండల పరిధిలో ముమ్మరంగా ప్రచారం జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

## ఏడో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్ష



**కారేపల్లి, మార్చి 16, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండల కేంద్రంలో సినిమా హాలు సెంటర్ నందు గత ఏడు రోజులుగా సింగరేణి మండల ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధ చేయటం కోసం, గ్రూప్ 1,2,3 ప్రకటించిన ఫలితాలను అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని నిరాహార దీక్ష ఆదివారం వరకు ఏడో రోజు చేరుకున్నది. ఈరోజు ఏడవ రోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు ప్రభాకర్ దీక్ష శిబిరానికి వచ్చి దీక్షకు మద్దతు తెలిపారు. మహిళా నాయకురాలు అరుణ, రమణ, ఉమ, వెలగాడి ఉపేందర్, వీరస్వామి, బాలకృష్ణ, తదితరులు నిరాహార దీక్ష చేయు ఎమ్మార్పీఎస్ నాయకులకు సంఘీభావం తెలపారు. ఈ సందర్భంగా సంఘీభావం తెలిపిన నాయకులు మాట్లాడుతూ 18వ తారీకు జరగబోయే అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే విధంగా అలాగే గ్రూప్ 1,2,3 ఫలితాలను నిలుపుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రాములు, ఎమ్మార్పీఎస్ సింగరేణి గ్రామ శాఖ అధ్యక్షులు రామారావు, గ్రామ శాఖ నాయకులు రవి, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు బాలకృష్ణ, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి సైకిల్ అందజేత

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఆదివారం 39వ డివిజన్ పరిదిలో నివాసం ఉంటూ ప్రతిరోజూ స్కూల్ కి వెళ్తున్న నిరుపేద విద్యార్థిని గురించి ఊరుకొండ చంద్రిక ద్వారా ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ విద్యార్థిని కి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ సహకారంతో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో 39వ డివిజన్ కార్పొరేటర్ మదూరి ప్రసాద్ రావు సైకిల్ అందించినారు ఈ కార్యక్రమంలో కళ్యాణి గారు, కవిత. సరిత, కళ్యాణి తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# అధికలోడుతో యథేచ్ఛగా కంకర తొలకాలు

**రోడ్డుపై జారి పడుతున్న కంకర**
**పాదచారులకు, బైకిస్టులకు పొంచి ఉన్న ప్రమాదం**
**టిప్పర్లను రోడ్డుపై నిలుపుదల చేసిన స్థానిక ప్రజలు**
**పట్టించుకొని అధికారులు**



**కూసుమంచి, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండల కేంద్రలోని బస్టాండ్ సెంటర్ ఖమ్మం – సూర్యాపేట రహదారి రింగ్ సర్కిల్ మొదలు కొని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపం గుండా భారీ టిప్పర్లు (మాన్లు )ద్వారా పాలేరు నుండి అధిక సంఖ్యలో రోజు కంకర,డస్టు తరలి వెళ్తుంది. అయితే అలా వెళ్తున్న క్రమంలో రోడ్డుపై నిత్యం కంకర జారీ పడటమే కాకుండా, గాలికి డస్ట్ లేచి వాహన చోదకుల మీద పడడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై జారిన కంకర పై నుండి పెద్ద వాహనాలు వెళ్ళినప్పుడు టైర్ల వత్తిడికి రోడ్డు పక్కన నుంచి వెళ్లే పాదాచారులకు, పక్క వాహనదారులు చిరు వ్యాపారాల మీదికి రాళ్లు దూసుకెళ్లి గాయాలపాలవుతున్నారు. అదే విధంగా ద్విచక్ర వాహనదారులు దాని పై నుంచి వెళ్తూ జారీ పడుతున్నారు.ఆదివారం అధిక కంకర లోడ్ తో వెళ్తున్న టిప్పర్లను రోడ్డుపై స్థానికులు నిలుపుదల చేసి వాగ్వాదానికి దిగారు. దీంతో రహదారిపై ఎక్కడ వాహనాలు అక్కడ నిలిచిపోవడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఎలాంటి పెద్ద ప్రమాదం జరకముందే సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోని అధికలోడులతో వెళ్తున్న మానులు, టిప్పర్లపై చర్యలు తీసుకోని, రోడ్డు పై పడి ఉన్న కంకరను తొలగించి ప్రమాదాల భారీ నుండి రక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నాయకన్‌గూడెంలో ఫిష్ క్యాంటిన్ ప్రారంభం



**కూసుమంచి, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం లోని నాయకున్ గూడెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొబైల్ ఫిష్ క్యాంటీన్ ను ఆదివారం నాయకన్ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ అలింగ గోవిందరెడ్డి, మారోజు భీష్మ చారి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలు, సహాయక సంఘాల మహిళలు స్వసక్తిగా ఎదిగేందుకుగాను ఇందిరా మహిళా శక్తి పేరుతో ఆర్థిక చేయూతనందిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా కోటి మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిర మహిళ శక్తి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అందులో భాగంగానే కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ క్యాంటీన్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలను అనేక రకాలుగా అభివృద్ధి పరిచే విధంగా ప్రభుత్వ పథకాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇందిర మహిళా శక్తి అనే పథకం మహిళలకు వరం లాంటిదని, ఆ పథకాన్ని మహిళా సంఘాల అందరూ సద్వినియోగం చేసుకోవాలని, మహిళలందరూ స్వసక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరన్న, మండల యూత్ అధ్యక్షుడు బయ్య. వినయ్ కుమార్,గ్రామ దీపికలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తొలితరం కమ్యూనిస్టు యోధుడు, ఆదర్శజీవి కె.యల్.

## నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం ప్రతినిధి (ప్రజాజ్యోతి) :** ఆదివారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధులు, సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎం.ఎల్.ఎ. కొండపల్లి లక్ష్మినర్సింహారావు (కె.ఎల్.) ఎన్నటికీ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయ సాధనలో నడవడమే మనం ఆయనకిచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కొనియాడారు. స్థానిక సుందరయ్య భవనంలో జిల్లా ఆఫీసు కార్యదర్శి ఆర్. ప్రకాష్ అధ్యక్షతన కె.ఎల్. 14వ వర్థంతి సభ కార్యక్రమం జరిగింది. ముందుగా కె.ఎల్. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నున్నా మాట్లాడుతూ, జాతీయోద్యమ స్ఫూర్తితో స్కూల్లో చదువుకొనే రోజుల్లోనే ఖమ్మం పట్టణంలో రైతు బండి పట్టాల ఉద్యమంలో పాల్గొని అరెస్ట్ చేసి 13 మాసాలు జైలు జీవితం గడిపారని తెలిపారు. జాతీయోద్యమ పోరాటంలో వరంగల్ మట్టెవాడ స్కూల్‌పై జాతీయ జెండా ఆవిష్కరించినందుకు 3 సం.లు జైల్లో పెట్టారని, దాని వలన ఆయన చదువు కూడా ఆగిపోయిందని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఉన్నందున 1952లో పి.డి.ఎఫ్. అభ్యర్థిగా ఇల్లందు నియోజకవర్గం నుండి 3 సార్లు గెలిచారని తెలిపారు. 26 సం.ల చిన్న వయసులోనే అసెంబ్లీలో ప్రవేశం చేశాడని, 1957లో కమ్యూనిస్టు చీఫ్ విప్‌గా అసెంబ్లీలో పనిచేశారని, అసెంబ్లీలో భూ సంస్కరణల చర్చలోనూ, కౌలుదారీ బిల్లుపైన కె.ఎల్. చొరవ గణనీయమైనదని అన్నారు. ఆంధ్ర, తెలంగాణ భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడినపుడు ఏ పేరు పెట్టాలని అసెంబ్లీలో చర్చ జరిగినపుడు కె.ఎల్. సూచన మేరకు ఆంధ్రప్రదేశ్‌గా నామకరణం చేశారన్నారు. 1964 కమ్యూనిస్టు పార్టీ చీలిన సందర్భంలో సిపిఎం వైపు వున్నారని, నాటి నుండి సిపిఎం నిర్మాణంలోనూ, అభివృద్ధిలోనూ, ఖమ్మం జిల్లా రైతాంగ పోరాటంలోనూ కె.ఎల్. ప్రధాన భూమిక పోషించారన్నారు. జిల్లా రైతాంగ ఉద్యమ నిర్మాణంలోనూ అనేక రైతు పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. తనతోపాటు తన కుటుంబ సభ్యులను పార్టీతో కొనసాగించడంలోనూ, అవకాశం వున్న సుఖ సౌఖ్యాలను అనుభవించకుండా కష్టాలను ఎదుర్కొని సమ సమాజ స్థాపన కోసం పాటుబడిన వ్యక్తి కె.ఎల్. అని పేర్కొన్నారు. ఆయన బాటలో నడవడమే ఆయనకిచ్చే నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు వై.శ్రీనివాసరావు, నర్రా రమేష్, వాసిరెడ్డి వీరభద్రం, పగడాల నాగేశ్వరరావు, నెల్లూరి వీరబాబు, జె.వెంకన్నబాబు, తుడుం ప్రవీణ్, వినోద్, గుమ్మడి బిక్షం, పాపిట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి




**కల్లూరు, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని కల్లూరు ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కొరకై తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు. తెలుగు భాష మాట్లాడే వారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు. అంతటి మహనీయుని పేరు మీద తెలుగు విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించి అతను చేసిన సేవలను తెలుగు వారందరి మదిలో నిలిచిపోయే విధంగా అప్పటి ప్రభుత్వాలు చేశాయి. కానీ ప్రస్తుతం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని పేరు మార్పు చేసి సురవరం ప్రతాపరెడ్డి పేరు మీదగా మార్చటానికి చేస్తున్న ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. ఇకనైనా ప్రభుత్వం మనసు మార్చుకొని అంతటి మహనీయుని పేరుని మార్చవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు సంకా రాంబాబు,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చారుగుండ్ల అచ్యుత సీతారామారావు,చారుగుండ్ల మురళి,ఆర్యవైశ్య కళ్యాణమండపం సెక్రెటరీ చిన్న భద్రరావు,సంక కోటేశ్వరరావు రాచమళ్ళ నాగేశ్వరరావు,కళ్యాణ మండపం కోశాధికారి సముద్రాల పుల్లారావు,మానాల భద్రరావు, టీచరు గన్నవరపు రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి : సిఐటియు

**కారేపల్లి :** నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న తరుణంలో వేతనాలు పెరగాల్సిన ఉండగా జీవో నెంబర్ 64 తో డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు తగ్గుతున్నాయని, పాత పద్ధతిలోనే కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి సమ్మెలకి వెళ్తున్నట్లు హాస్టల్ డైలీ వేజ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు)జిల్లా కార్యదర్శి బానోత్ శ్రీనివాస్, అధ్యక్షులు బొమ్మల అనంత రాములు అన్నారు. ఆదివారం కారేపల్లి లో జరిగిన హాస్టల్స్ డైలీ వేజ్ వర్కర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నెల నెల వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ల సాధనకై సోమవారం చేపట్టబోయే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ధారావత్ మత్రు, బానోత్ నంద్యా, పొడుగు కృష్ణ, బోడ సారంగిని, బానోత్ రంగ్యా, బాదావత్ వీరు, మాలోత్ సూర్య, నాగమ్మ, సరూప, నాగేశ్వరరావు, కబీరు ఉన్నారు.

## యువతకు చావా సినిమా ఆదర్శం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరంలో వినోద థియేటర్ లో ప్రదర్శించబడుతున్న చావా సినిమా యువతకు ఆదర్శంగా ఉందని ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాలని ఫ్రీ టికెట్స్ అందిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు సుమారు 700 మందికి ఉచితంగా అందించారు . నేడు హిందూ సంస్కృతి, సాంప్రదాయాల పైన ఏ విధంగా దాడులు జరుగుతున్నాయో అందరూ చూస్తూనే ఉన్నారు.. ఇప్పటికైనా ఓ భారతదేశ యువతరమా.. ఈ సినిమా చూసినాక నైనా ఒక్కొక్క హిందూ యువత ఒక్కొక్క శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ, శ్రీశ్రీశ్రీ చత్రపతి శంభాజీ మహారాజుల మాదిరిగా పోరాటం చేసి మన ధర్మ రక్షణకు పాల్పడాల్సిందిగా కోరారు . ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ తమ పిల్లలకి చిల్లర సినిమాలు కంటే ఇలాంటి సినిమా ఒక్కటి చూపెట్టండి వారు భవిష్యత్తులో ధర్మరక్షణకు ఏ విధంగా పాల్పడతారో ఒక్కసారి ఆలోచన చేయాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హిందూ సంఘాల నాయకులు విద్యార్థుల సంఘాల నాయకులు ఉద్యోగస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు .



## కార్మికులకు మంచినీళ్ల బాటిల్స్ వితరణ చేసిన కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** 8వ డివిజన్ లో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు స్థానిక కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ మంచినీళ్లు బాటిల్స్ వితరణ చేశారు. పెరుగుతున్న ఉష్ణోగ్రత దృష్ట్యా,పనిచేసే సమయంలో ఇబ్బందికర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సైదులు వారికీ బాటిల్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు కార్పొరేటర్ సైదులు కి కృతజ్ఞతలు తెలిపారు.

## లోక్యతండాలో సంబురంగా "రంగోలి"

### ముగిసిన మూడురోజుల హెూలీ వేడుకలు



**కూసుమంచి, మార్చి 16, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోక్యతండా పంచాయతీలో రంగోలి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పంచాయతీ పరిధిలోని లోక్యతండా, జగ్మల్ తండా, కొత్త తండాలో రెండు రోజుల పాటు హెూలి వేడుకలను జరుపుకున్న తండా వాసులు మూడవ రోజు ఆదివారం రంగోలి జరుపుకున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. తండాల్లో యువత రంగులు చల్లుకుంటూ..హెూలీ పండుగ ను ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. యువత, చిన్నారులు రహదారుల వెంట రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ, చెర్రా అంటూ కేకలు వేస్తూ అత్యంతం వైభవంగా జరుపుకున్నారు. హెూలి సంబురాలు అంబురాన్ని అంటాయి.దీంతో లోక్యతండా పంచాయతీలో ఘనంగా హెూలి వేడుకలు ముగిశాయి.. దేశ వ్యాప్తంగా ఒక్క రోజు హెూలి సంబురాలను నిర్వహిస్తే, ఈ పంచాయతీ లో మూడు రోజుల పాటు హెూలి వేడుకలను నిర్వహిస్తుండగా ఆదివారం తండాలో జరుపుకున్న రంగోలి ఉత్సవాలతో హెూలి వేడుకులకు ముగింపు పడింది.





# గ్రామీణ ప్రజలకు ఆరోగ్య దేవతలు ఆర్ఎంపీలే

## కారేపల్లి సిఐ బి.తిరుపతిరెడ్డి




**కారేపల్లి, మార్చి 16, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయ పల్లి గ్రామంలో ఆదివారం తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సింగరేణి మండల 26వ వార్షికోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సీఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్ ఐ ఎన్. రాజారాం, పరస ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు హాజరైనారు. వారి సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఆర్ఎంపీలు, పీఎంపీలు ఆరోగ్య దేవతలుగా ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. మారు మూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసరమైన వైద్య సేవలు అందుబాటులో లేనప్పుడు గ్రామీణ వైద్యులు తోడుగా ఉండి అవసరమైన సేవలను అందించడం అభినందనీయం అన్నారు.అదేవిధంగా పల్లె వైద్యులు అర్హతకు మించి వైద్యం చేయవద్దని సూచించారు.ముఖ్యంగా చిన్నపిల్లలకు వైద్యం చేసే విషయంలో చాలా జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. అత్యవసర వైద్యం అందుబాటులో లేనప్పుడు తప్పని పరిస్థితులలో ప్రధమ చికిత్సను అందించి సమీపంలోని దవాఖానాలకు తరలించాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల్ని ఘనంగా సన్మానించారు. మండల సంఘం తరపున ఇటీవల మరణించిన సంఘం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలను, వివాహం అయిన కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలను మండల కమిటీ తరపున హార్దిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడిగా గండమాల వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా సిలివేరు రమేష్, కోశాధికారిగా తాత కోటేశ్వరరావు, గౌరవ సలహాదారుగా కొల్లి కోటేశ్వరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటేశ్వరరావు,వి. వీరాచారి, ఖమ్మం శశి హాస్పిటల్ చైర్మన్ దమ్మాలపాటి శ్రీనివాసరావు, కుండూరి సతీష్,ఊరుకొండ వెంకటేశ్వర్లు,షేక్ రఫీ,కె.బాబురావు ,పి.లక్ష్మణ్,ఎం.వేణు, రంగారావు, ఉపేందర్, పుల్లారావు, చందు,ప్రభాకర్,శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ,షేక్ సర్దార్, తదితరులు పాల్గొన్నారు.




# పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పైలాన్ ఆవిష్కరణ

### పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి ) :** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారం తో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన పైలాన్ ను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి నుంచి ఖమ్మం జిల్లా వరకు 36 నియోజకవర్గాల్లో భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారు..ఏ స్ఫూర్తి తో పాదయాత్ర చేశారో అన్ని విషయాలు పైలాన్ లో ఏర్పాటు చేస్తామన్నారు..పాదయాత్ర సమయంలో ఆనాడు గద్దర్ వచ్చి పైలాన్ ను ఆవిష్కరించారు..గద్దర్ మన మధ్య లేరు కాబట్టి ఆయన ఫోటో కూడా పైలాన్ లో ఉండే విధంగా చూస్తామన్నారు..2023 మార్చి 16 న పాదయాత్ర మొదలు పెట్టి 1360 కిలో మీటర్ల పాదయాత్ర చేశారన్నారు..2023 మార్చి 16 న పాదయాత్ర



మొదలు పెట్టి 1360 కిలో మీటర్ల పాదయాత్ర చేశారు. పాదయాత్ర ప్రారంభమైన నాటి నుంచి ముగింపు వరకు పాల్గొన్న వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, రాజీవ్ గాంధీ,ఇల్లందు నియోజకవర్గానికి చెందిన కల్తీ వెంకట్ లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు..

# మంచినీళ్లలో పురుగుల మందు కలపడంతో రైతు మృతి

### తిరుమలాయపాలెం మండలంలో విషాద ఘటన

**తిరుమలాయపాలెం, మార్చి 16, (ప్రజా జ్యోతి) :** త్రాగే మంచి నీళ్లలో పురుగుల మందు కలిపి, ఓ రైతును హత్య చేసిన సంచలన ఘటన తిరుమలాయపాలెం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలాయపాలెం మండలంలోని, సోలిపురం పంచాయతీ శివారు, ఫిక్యతండాకు చెందిన బాణోత్ రామోజీ 55 అనే రైతు. కాకరవాయి గ్రామంలో భూమి కౌలికి తీసుకొని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అదే తండాకు చెందిన బాణోత్ రవి, రామోజీ కౌలు కు తీసుకున్న భూమి సమీపాన అతడు కౌలుకు భూమి తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. కాగా రవి కౌలు తీసుకున్న భూమ యజమాని భూమిని అమ్ముకోగా.. అప్పటినుంచి రవి, రామోజీని ఎటు పోటు మాటలతో మానసికంగా హింసిస్తూ.. ఓ సారి ఇద్దరికి ఘర్షణ సైతం జరిగిందని తెలిపారు. ఇది ఇలా ఉంటే సుమారు నెల రోజుల క్రితం, రామోజీ పొలం పని చేస్తూ దాహంతో తన వెంట తెచ్చుకున్న మంచినీళ్లు తాగాడు. అవి తాగిన రామోజీ అస్వస్థకు గురయ్యాడు. కుటుంబసభ్యులకు తెలిపాడు. చేను దగ్గరకు వెళ్లిన కుటుంబసభ్యులు పరిశీలించి, చికిత్స కోసం వెంటనే రామోజీని ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు రామోజీ తాగిన మంచినీళ్లలో పురుగుల మందు కలిసిందని నిర్ధారించగా, చికిత్స పొందుతున్న రామోజీని, కుటుంబసభ్యులు అరా తీసి, మొత్తం నలుగురి అనుమానితుల పేర్లతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చికిత్స పొందుతున్న రామోజీ ఆరోగ్యం విషమించి శనివారం సాయంత్రం మృతి చెందారు. ఇట్టి ఘటనపై ఎస్సై కూచిపూడి జగదీశ్ ను వివరణ కోరగా మృతుడి కుటుంబసభ్యులనుంచి ఫిర్యాదు అందిందని, మొదట



ఈ కేసును 307గా నమోదు చేశామన్నారు. ఇట్టి కేసు లోతుగా విచారణ చేపట్టగా, రామోజీ తాగిన మంచినీళ్లల్లో పురుగు మందు కలిపి అతడి మృతికి కారణం అయింది నలుగురు కాదు, ఆ నలుగురి అనుమానితులలో ఒకరైన రవి అనే వ్యక్తి అని తేలిందని, నిందితుడిపై మర్డర్ కేస్ నమోదు చేశామని ఎస్సై కూచిపూడి జగదీశ్ తెలిపారు.

**రామోజీ బౌతికయానికి నివాళులర్పించిన పలువురు నేతలు**

మండల పరిధిలోని సోలిపురం గ్రామపంచాయతీ శివారు పీక్య తండాకు చెందిన బానోతు రామోజీ మంచినీళ్లలో పురుగు ముందు కలిపి 35 రోజులు మృత్యుతో పోరాడుతూ శనివారం మృతి చెందడంతో బానోతు రామోజీ భౌతికయానికి మాజీ సర్పంచులు హలా వత్ జ్యోతి, శ్రీనివాస్, పంది సమత, అంజయ్య, అలావత్ బిఖ్య, హలా వత్ దేవేందర్, బాలు నాయక్, మల్సూర్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కల్లూరులో 4వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

## ఎస్సీ వర్గీకరణ చట్టంపై సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

## ఎస్సీల్లో ఏబిసిడి కేటగిరి లు చేసి నియామకాలు చేపట్టాలి

**కల్లూరు మార్చి 16(ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు గ్రూప్స్ లో ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని డిమాండ్ చేస్తూ పద్మ శ్రీ అవార్డు గ్రహీత,మాన్య శ్రీ మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు కల్లూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో 4 వ రోజు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా సుప్రీం కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దేశంలో మొట్ట మొదట ఎస్సీ వర్గీకరణను చేపట్టి సుప్రీం కోర్టు తీర్పును అమలు పరచిన రాష్ట్రం గా తెలంగాణే ఉంటుందని ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.సిఎం రేవంత్ రెడ్డి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండానే గ్రూప్స్ వంటి ప్రభుత్వ నియామకాలు హడావిడిగా చేపట్టడం మాదిగలకు అన్యాయం చేయడమేనని అన్నారు.వారి విధానం లో మాటలకు చేతలకు వ్యత్యాసం ఉన్నట్లు కనబడుతుందని అన్నారు. ఇకనైనా ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్సీ లను ఏబిసిడి లుగా వర్గీకరణ చేసి నియామకాలు చేపట్టి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎమార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు ఆదూరి కిరణ్,మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, మాజీ ప్రజా ప్రతినిది ఖమ్మంపాటి పుల్లారావు,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అద్యక్షులు బొక్కా వెంకటేశ్వర్లు,కొరకొప్పు ప్రసాద్,మాజీ సర్పంచ్ కువ్వారపు విజయరావు, బొల్లెపోగు కృష్ణ ,

రావూరి సీతారాములు,ఇనపనూరి వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి బాబురావు నాగేశ్వరరావు, నాగరాజు తెల్లూరి భాస్కరరావు,గద్దల వెంకటేశ్వర్లు, రావూరి శ్రీను, ఖమ్మంపాటి దేవదాసు, బొల్లెపొగు పెద్ద రామకృష్ణ,కిన్నెర యాకోబు, వరదయ్య, ఖమ్మంపాటి వెంకటి (ఎర్రోడు), వెంకట్ పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ తుంబూరు దయాకర్ రెడ్డి

**కూసుమంచి, మార్చి 16, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామంలో రెడ్డిమళ్ళ నాగేశ్వరరావు-సరోజని కుమారుని వివాహ వేడుకలలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులు వెంకటేష్-సృజనకుమారి ను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ఎంపీపీ ఎడవెల్లి ముత్తయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకెన. వాసు,కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి, రాయల నాగేశ్వరరావు



**కుసుమంచి, మార్చి 16 (ప్రజా జ్యోతి) :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అహ్మద్ అలీ నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇఫ్తార్ ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, హాఫీజ్ ఉద్దీన్, మండల మాజీ ఎంపీపీ రామ సహాయం.వెంకట్ రెడ్డి, మండల నాయకులు భారీ వీరభద్రం, స్థానిక మాజీ సర్పంచ్ చెన్నమోహన్, చాట్లా పరుశురాం, జనార్దన్ గౌడ్, కొండ మైపాల్, నాగయ్య, మస్జిద్ కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**కూసుమంచి, మార్చి 16, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామంలో రెడ్డిమళ్ళ నాగేశ్వరరావు-సరోజని కుమారుని వివాహ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులు వెంకటేష్-సృజన కుమారి ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకెన. వాసు, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

## తక్కువ ధరలో.. ఎక్కువ లాభం

**తల్లాడ, మార్చి 16 (ప్రజా జ్యోతి న్యూస్):** తక్కువ ధరలో.. ఎక్కువ లాభం పొంది, నాణ్యమైన భూములు కొనుగోలు చేసుకుని కోటీశ్వరులు కావచ్చునని శ్రీ సప్తగిరి హైవే సిటీ వెంచర్ డైరెక్టర్ ఇప్పా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణంలో ఉన్న శ్రీ సప్తగిరి హైవే సిటీ వెంచర్లు ఏజెంట్లకు, కస్టమర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రానికి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రంగా ఉన్న తల్లాడ పట్టణంలో విలువైన భూముల్లో వెంచర్ వేసినట్లు తెలిపారు. తక్కువ ధరలో అందిస్తున్నామని, ప్లాట్లు చేసుకొని ఇల్లులు, దుకాణాలు ఇతర వాటికి ఉపయోగించుకోవచ్చునని వెల్లడించారు. అనంతరం ప్రముఖ వ్యాఖ్యాత రాజు భూముల యొక్క ఆవశ్యకత గురించి వినియోగదారులకు, ఏజెంట్లకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బానోతు జయరాం, బలరాం, ఏజెంట్లు పొన్నం కృష్ణయ్య, దగ్గుల నాగిరెడ్డి, వెంకట్, బొనాసి శ్రీనివాసరావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

